పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 4 సంచిక: 9 సెప్టెంబరు 2016 వెల: 20/-

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

మీ సలహాలు, సందేహాలు,
ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

www.paighamehidayath.tk

విషయ సూచిక: ఫెహ్‌రిస్తే మజామీన్:

ఖుర్‌ఆన్ సందేశం:
సూరే హుజ్‌రాత్ 5

హదీస్ సందేశం:
దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సౌమ్య స్వభావం 7

సీరతున్నబీ
మక్కా విజయం 10

వనితావని:
హజ్రత్ ఫాతిమా (ర.జి) 12

ప్రత్యేక వ్యాసం
జిల్ హిజ్జా మహిమలు, శుభాలు 14

సార్వజనీన వార్తలు
చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ 'చరితార్థులు' ఆల్బమ్ ఇక 'ఉచిత యాప్'గా. 27

దర్సే ఖుర్‌ఆన్:
సూరే హుజ్‌రాత్ 28

దర్సే హదీస్:
రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ నరమ్ మిజాజీ 30

దర్సే సీరత్:
ఫత్హే మక్కా 33

గోషె ఎ ఖవాతీన్:
హజ్రత్ ఫాతిమా (ర.జి) 35

ఖుసూసీ మజ్మూన్
జిల్‌హిజ్జా ఫజాయిలో అహ్‌కామ్ 37

ఖబర్ నామా
ముస్లిం ముజాహిదీనే ఆజాదీ సే ముతాల్లిఖ్ మొబైల్ యాప్ కీ తఫ్సీల్ 50

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

ఖుర్‌ఆన్ సందేశం

సూరే హుజ్‌రాత్

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

وَاعْلَمُوا أَنَّ فِيكُمْ رَسُولَ اللَّهِ ۚ لَوْ يُطِيعُكُمْ فِي كَثِيرٍ مِّنَ الْأَمْرِ لَعَنِتُّمْ
وَلَٰكِنَّ اللَّهَ حَبَّبَ إِلَيْكُمُ الْإِيمَانَ وَزَيَّنَهُ فِي قُلُوبِكُمْ وَكَرَّهَ إِلَيْكُمُ الْكُفْرَ
وَالْفُسُوقَ وَالْعِصْيَانَ ۚ أُولَٰئِكَ هُمُ الرَّاشِدُونَ

వఅ్‌లమూ అన్న ఫీకుమ్ రసూలల్లాహి లవ్ యుతీఉకుమ్ ఫీ కసీరిమ్ మినల్ అమ్రి లఅనిత్తుమ్ వలాకిన్నల్లాహ హబ్బబ ఇలైకుముల్ ఈమాన వజయ్యనహూ ఫీ కులూబికుమ్ వ కర్రహ ఇలైకుముల్ కుఫ్ర వల్ ఫుసూఖ వల్ ఇసియాన్ ఉలాయిక హుముర్ రాషిదూన్

మరియు మీ మధ్య అల్లాహ్ యొక్క సందేశహరుడు ఉన్నాడనే విషయాన్ని బాగా గుర్తుంచుకోండి. ఒకవేళ అతను చాలా విషయాలలో మీ మాటనే వింటే మీరే ఆపదలో పడవచ్చు, కానీ అల్లాహ్ మీకు విశ్వాసం పట్ల ప్రేమ కలిగించాడు మరియు దానిని మీ హృదయాలకు ఆకర్షణీయమైనదిగా చేశాడు. మరియు సత్యతిరస్కారాన్ని, అవిధేయతను మరియు దుర్మడతను (ఆజ్ఞోల్లంఘనను) మీకు అసహ్యకరమైనదిగా చేశాడు. అలాంటి వారే సరైన మార్గదర్శకత్వం పొందినవారు.

فَضْلًا مِّنَ اللَّهِ وَنِعْمَةً ۚ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ

ఫజ్‌లమ్ మినల్లాహి వ నిఅ్‌మతన్ వల్లాహు అలీమున్ హకీమ్

అది అల్లాహ్ తరుపు నుండి వారికి లభించిన అనుగ్రహం మరియు ఉపకారం. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

క్రిందటి సంచికలో హజ్రత్ వలీద్ బిన్ ఉక్బా రజియల్లాహు అన్హు మరియు బనూ ముస్తలిక్ తెగవారి వృత్తాంతము గురించి ప్రస్తావించబడింది. హజ్రత్ వలీద్ బిన్ ఉక్బా రజియల్లాహు అన్హు గారు ఓ గుర్తు తెలియని వ్యక్తి మాటలు నమ్మి బనూ ముస్తలిక్ తెగవారంతా ముర్తద్ అయ్‌పోయారని, జకాతు చెల్లించడానికి నిరాకరించారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి తెలిపారు. ఆ సందర్భమున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి అనుచరులంతా ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిపై జిహాద్ చేయాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారితో అన్నారు. కాని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మాత్రం తమ అనుచరుల అభిప్రాయానికి వ్యతిరేకంగా ముందు వాస్తవఅవాస్తవాలు తెలుసుకుని ఆ తరువాత ఏమి చేయాలో నిర్ణయించాలని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహు అన్హు గారి నేతృత్వంలో ఓ బృందాన్ని పంపించారు. ఆ సందర్భమున అల్లాహ్ తఆలా సూరే హుజ్‌రాత్ యొక్క ఆరవ వచనాన్ని అవతరింపజేసి విశ్వాసులు ఎవరు పడితే వారి మాటల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం మానుకుని, స్వయంగా వాస్తవాలు తెలుసుకుని ఆ పై తమ నిర్ణయాలు తీసుకోవాలని, లేదంటే అనర్థాలు చోటుచేసుకుంటాయని ఆదేశించారు. ఇక నేటి సంచికలో ప్రస్తావించబడిన సూరే హుజ్‌రాత్ ఏడవ వచనములో అల్లాహ్ తఆలా విశ్వాసులకు మరో ఆదేశానిచ్చారు. అదేమిటంటే విశ్వాసులు ముందు మీ మధ్య ఉన్నది సాధారణ వ్యక్తి కాదు ఆయన ఓ దైవ ప్రవక్త అన్న విషయాన్ని బాగా గుర్తుపెట్టుకోవాలి. ఎప్పుడైతే ఈ విషయం మీ మనసులో ముద్రించబడునో అప్పుడు ఆయనకు ప్రసాదించబడిన జ్ఞానము, వివేకము, దూర దృష్టి మీలో లేదు అన్న విషయం మీ దృషిలో ఉంటుంది. అప్పుడు ఏమి చేయాలో ఆయనకు మీరు చెప్పే బదులు వారేమి ఆదేశిస్తారోనని మీరు ఎదురు చూస్తారు, వాటి ప్రకారము అమలు చేస్తారు. అలా కాకుండా ఆయనకు మీరు సలహాలు ఇస్తూ వాటి ప్రకారమే అమలు చేయాలని వారిని కోరుతూపోతే, వారు కూడా మీ సలహాలను అనుసరిస్తే ఎక్కువ శాతం మీరు నష్టపోయే ఆవకాశాలు ఉన్నాయి. కాబట్టి మీరు సలహాలు అయితే ఇవ్వండి కాని వారు ఏదైతే నిర్ణయిస్తారో అందులోనే మీ క్షేమము ఉందని భావిస్తూ వారి ప్రతీ మాట వినండి, అనుసరించండి.

ఆ తరువాత అల్లాహ్ తఆలా సహాబా ఎ కిరామ్‌కు ఓ శుభవార్తను ఇచ్చారు. అదేమిటంటే అల్లాహ్ తఆలా మిమ్మల్ని ఈ ఆపద నుండి రక్షించాడు. అదెలాఅంటే **అల్లాహ్ మీకు** (సంపూర్ణ) **విశ్వాసం పట్ల ప్రేమ కలిగించాడు మరియు దానిని మీ హృదయాలకు ఆకర్షణీయమైనదిగా చేశాడు. మరియు సత్యతిరస్కారాన్ని, అవిధేయతను మరియు దుర్మడతను** (ఆజ్ఞోల్లంఘనను) **మీకు అసహ్యకరమైనదిగా చేశాడు.** (దాని మూలంగా మీరు ఎప్పుడూ దైవం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ప్రీతి, ప్రసన్నతల అన్వేషణలో ఉంటారు. కాబట్టి మీకు మీ స్వంత అభిప్రాయాలను ప్రక్కన పెట్టి ప్రవక్త గారి ఆజ్ఞలకు ప్రాముఖ్యత ఇవ్వడం వాటిని అనుసరించడం సులభతరమైపోయింది.) **ఇలాంటి వారే** (పాపకార్యాల పట్ల అసహ్యం, సదాచారాల పట్ల ప్రేమ కలిగిన వారు) **సరైన మార్గదర్శకత్వం పొందినవారు. ఇది అల్లాహ్ తరుఫు నుండి వారికి లభించిన అనుగ్రహం మరియు ఉపకారం. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.**

హదీసు సందేశం

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సౌమ్య స్వభావం

హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ఇలా ఉంది: "నేను మదీనాలో 10 సంవత్సరాలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో ఉన్నాను. చిన్న వయసు కావడం వలన నా పనులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి అభిష్టానికి అనుగుణంగా ఉండేవి కావ్య. (అంటే నా వల్ల తప్పులు కూడా జరిగేవి). అయినా 10 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఆయన ఏనాడూ నన్ను 'ఉఫ్' అని కూడా మందలించలేదు. అలా ఎందుకు చేశావ్య, ఇలా ఎందుకు చెయ్యలేదు అని కూడా అనలేదు."

(అబూదావూద్)

సంక్షిప్తవాణి: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు హిజ్రత్ చేసి మదీనాకు విచ్చేసినప్పుడు, హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు గారి వయసు సుమారు పదేళ్ళు. ఆయన మాతృమూర్తి హజ్రత్ ఉమ్మె సులైమ్ రజియల్లాహు అన్హా ఆయన్ను శాశ్వతంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్‌కు అంకితం చేశారు. ఈ విధంగా ఆయన దైవ ప్రవక్త వారి జీవితంలో చివరి రోజు వరకూ ఆయన సన్నిధిలోనే గడిపారు.

అంతటి సుదీర్ఘ సాన్నిహిత్యం కలిగిన హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు గారు చెబుతున్నటువంటి సాక్ష్యమిది. చిన్న వయసు, ఆకతాయితనం కారణంగా ఆయనగారి సమక్షంలో నా వల్ల ఎన్నో తప్పులు జరిగేవి. కానీ ఆయన ఏనాడూ నాపై ఆగ్రహించలేదు, కసురుకోనూ లేదు. నిజంగా ఇది చాలా గొప్ప విషయం. చాలా కష్టంతో కూడుకున్నది కూడా ! కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సదాచరణే మనందరికీ అనుసరణీయం. దైవం తన ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సౌమ్యగుణంలోని ఎంతో కొంత భాగాన్ని మనందరికీ ప్రసాదించుగాక!

ఆగ్రహించకపోవడం-ఆగ్రహాన్ని దిగమింగడం

హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: "ఒక వ్యక్తి దైవ ప్రవక్త మహనీయుని సన్నిధిలో హాజరై: "అయ్యా ! నాకేమైనా ఉపదేశించండి" అని అభ్యర్థించాడు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు "కోపగించుకోకు" అని సెలవిచ్చారు. ఆ వ్యక్తి మళ్ళీ మళ్ళీ అదే మాటను "నాకేమైనా ఉపదేశించండి" అని విన్నవించుకున్నాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ప్రతీసారీ "కోపాన్ని దరిచేరనీయకు" అనే మాటనే పలికారు."

(బుఖారీ)

సంగ్రహణ: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఉపదేశం కోసం అభ్యర్థించిన ఈ పెద్ద మనిషి కాస్త ముక్కోపి, దుందుడుకు స్వభావం కల మనిషి అని మనకు దీని ద్వారా అర్థమవుతోంది. అందుకని ప్రవక్త మహనీయులు ఇలాంటి మనిషికి ఇదే సరైన, సమంజసమైన ఉపదేశమని భావించి, మాటిమాటికీ కోపగించుకోవద్దనే ఉపదేశం చేశారు.

మరో విషయం ఏమిటంటే, చెడు అలవాట్లన్నిటిలో ''కోపం'' అత్యంత ప్రమాదకరమైన, దుష్పరిణామాలు మిగిల్చే దురలవాటు. ఆగ్రహస్థితిలో మనిషికి తన లాభనష్టాలను గురించికాని, దైవాదేశాల హద్దుల అతిక్రమణను గురించిగాని స్పృహ ఉండదు. షైతాన్ పాచిక ఆగ్రహస్థితిలో పారినంతగా, మరో స్థితిలో పారదు. అంటే ఆగ్రహ స్థితిలో మనిషి తన ఆధీనంలో ఉండడు. షైతాన్ గుప్పిట్లో ఉంటాడు. చివరికి అతడు ఒక్కోసారి ఆగ్రహంలో అతను దైవధిక్కారి (కుఫ్ర్) మాటలు కూడా మాట్లాడుతాడు.

అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మరో హదీసులో, "ముసాంబరం (అతిచేదైన పదార్థం) తేనెలోని మాధుర్యాన్ని కలుషితం చేసినట్లు, ఆగ్రహం ధర్మాన్ని, విశ్వాసాన్ని ధ్వంసం చేస్తుంది" అని సెలవిచ్చారు.

అయితే ధర్మశాస్త్రం (షరియత్) కఠినంగా వారించిన అహంకారం, మనిషి తన స్వప్రయోజనాల కోసం అదుపు తప్పి, ఆగ్రహానికి లోనై దైవాదేశాలను, ధర్మశాస్త్రాన్ని అతిక్రమించే ఆగ్రహాన్ని మాత్రమే. ఆ ఆగ్రహాన్ని షరియత్ పూర్తిగా నిషేధించింది.

కాని అల్లాహ్ కోసం, న్యాయబద్ధంగా హద్దుల అతిక్రమణలేని, ఇంకా చెప్పాలంటే, ఆగ్రహావస్థలోనూ మనిషి దైవాదేశాలకు పూర్తి నిబద్ధుడై ఉండే ఆగ్రహం ఈమాన్ పరిపూర్ణతకు నిదర్శనం మరియు, దైవప్రభావ ప్రతాపాలకు చిహ్నం.

ఆగ్రహంలోనూ, నిగ్రహం పాటించేవాడే నిజమైన వీరుడు

హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఉపదేశాన్ని ఇలా ఉల్లేఖించారు: "పోటీలో ప్రత్యర్థిని మట్టికరిపించేవాడు బలశాలికాడు, పహిల్వానూ కాడు. ఆగ్రహం కలిగినప్పుడు నిగ్రహించుకున్నవాడు మాత్రమే నిజమైన బలశాలి, శూరుడు."

(బుఖారీ, ముస్లిం).

సంగ్రహణ: అంటే మనిషికి అందరికన్నా బద్ధ శత్రువు, ఎంతో కష్టం మీదగాని లొంగని దుష్టశత్రువూ అతని మనసే. అందుకే, "ఆదా అదువ్విక నప్పుకల్లతీ బైన జంబైక" (నీ కఠినతరమైన బద్ధశత్రువు స్వయంగా నీ మనసే'' అని సెలవీయబడింది. ప్రత్యేకించి ఆగ్రహస్థితిలో దాన్ని స్వాధీనములో ఉంచుకోవడం చాలా కష్టంతో కూడుకున్న పని అన్న విషయం మనకు తెలుసు. అందుకే, బలశాలి, ధీరుడు, పహిల్వాన్ అనిపించుకోవడానికి నిజమైన అర్హుడు, ఆగ్రహ స్థితిలో మనసును అదుపులో ఉంచుకోగల సమర్థుడే అని సెలవీయబడింది.

అంటే, మానవుడి మనసులో కోపం, క్రోధం, ఆగ్రహం, అసహనం అన్న పదాలకే తావుండడానికి వీల్లేదని దీనర్థం అసలే కాదు. దైవం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కోరేది అది కానేకాదని ఈ హదీసు ద్వారా మనకు తెలుస్తోంది. ఎందుకంటే సహించరాని కటువు మాటలవల్ల మనసుకు బాధ కలగడం మానవ సహజం.

దైవప్రవక్తలు కూడా దీనికి మినహాయింపు కాదు. అయితే ఇలాంటి స్థితిలో కూడా మనసుపై పూర్తి అదుపు ఉండాలి. అలా కాకుండా ఆగ్రహావేశాలకు లోనై, విశ్వాసి అయిన దాసుడు, తన దాస్య స్థాయికి భిన్నంగా వ్యవహరించడం, అతని ఆ స్థాయికే అవమానకరం.

ఆగ్రహావస్థలో ఏం చేయాలి?

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఉపదేశాన్ని హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు గారు ఇలా ఉల్లేఖించారు: "మీలో ఎవరికైనా కోపం వస్తే, వారు నిలబడి ఉన్నట్లయితే కూర్చోవాలి. కూర్చోవడం వల్ల కోపం తగ్గిపోతే సరేసరి. అయినా కోపం తగ్గకుండా ఇంకా మిగిలే ఉన్నట్లయితే వారు పడుకోవాలి."

(ముస్నదే అహ్మద్; తిర్మిజీ)

సూచన: కోపాన్ని పోగొట్టడానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు సహజసిద్ధమైన ఒక ఉపాయాన్ని బోధించారు. కోపాన్ని పోగొట్టడానికి నిజంగా బ్రహ్మాండమైన చిట్కా. అంతేకాకుండా దీనివల్ల మరొక ప్రయోజనం కూడా ఉంది. ఆగ్రహస్థితిలో మనిషి కదలికలు వేగంగా ఉంటాయి. అదుపు తప్పి ప్రవర్తించే అవకాశం ఉంది. అదే ఒక చోట నిలకడగా కూర్చునట్లయితే ఆ వేగం దాదాపుగా తగ్గిపోతుంది. ఆగ్రహం అదుపులోకొస్తుంది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ఉపదేశించారని హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారు ఉల్లేఖించారు: "ప్రజలకు ధర్మాన్ని నేర్పండి, ధార్మిక విద్యను బోధించండి, బోధన సులబంగా ఉండాలి. కఠినంగా ఉండకూడదు. మీకు కోపం గనుక వస్తే మౌనం వహించండి. ఈ చివరి మాట ఆయన మూడు సార్లు పలికారు."

(ముస్నదే అహ్మద్; తబ్రానీ)

సూచన: ఆగ్రహం వల్ల కలిగే దుష్ఫలితాల నుండి రక్షింపబడడానికి ఇది దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు చూపిన మరో ఉపాయం. ఆగ్రహం కలిగినప్పుడు మనిషి మౌనం వహించినట్లయితే, ఆగ్రహమన్నది మనసులోనే ఆవిరైపోయి మాటకు మాట పెరగదు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ప్రవచించారని హజ్రత్ అతియ్యా బిన్ ఉర్వా రజియల్లాహు అన్హు గారు ఉల్లేఖించారు: "షైతాన్ ప్రభావం వల్ల ఆగ్రహం కలుగుతుంది. (అంటే కోపంలో హద్దుల్ని అతిక్రమించడం షైతాన్ వేసే ప్రభావం వల్లనే). షైతాన్ అగ్నితో సృజించబడ్డాడు. (అంటే, షైతాన్ తన తేజం రిత్యా మండే అగ్ని). అగ్ని నీటితో ఆర్పబడుతుంది. అందుకని మీలో ఎవరికైనా ఆగ్రహం కలిగితే వెంటనే వజూ చేసుకోండి."

(అబూదావూద్)

సూచన: కోపం దూరం చేయడానికి ఇదొక ప్రత్యేకమైన ఉపాయం. మొదటి రెండిటికన్నా ఇది అత్యంత ప్రయోజనకరమైనది. తీవ్రమైన ఆగ్రహావేశాల స్థితిలో గనక దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఈ ఉపదేశం గుర్తుకొచ్చి, వెంటనే లేచి నియమబద్ధంగా వజూ చేసినట్లయితే, ఆగ్రహ తీక్షణత వెంటనే తగ్గిపోయి ప్రశాంతత చేకూరుతుంది. వజూ నీరు ఆగ్రహంతో ఎగసిపడే అగ్ని కీలలపై పడిందా అన్న అనుభూతి కలుగుతుంది.

paighamehidayath.tk

షేఖ్ మొహ్మద్ ఆసంతరీ...

కాబతుల్లాహ్ ఎల్లప్పటికీ పవిత్రమైపోయింది:

ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు కాబతుల్లాహ్‌లో వుంచిన మూడు వందల అరవై విగ్రహాలను మరియు చెక్కతో చేసి వుంచిన గ్రద్దను పారవేయించి కాబతుల్లాహ్‌ను ఎప్పటిలాగానే శుభ్రపరిచారు.

కాబతుల్లాహ్ యొక్క గోడలపై చిత్రించిన బొమ్మలను చెరిపివేయించారు. ఆ తరువాత కాబతుల్లాహ్ లోనికి ప్రవేశించి నమాజు చేశారు. ఆ తరువాత బయటకొచ్చి కాబాకు ప్రదక్షణలు చేసి సఫా సిఖరముపైకెక్కి అక్కడ స్త్రీ,పురుషులను బైఅత్ చేయించుకున్నారు[1]. హాజ్రత్ బిలాల్ రజియల్లాహు అన్‌హు గారు కాబతుల్లాహ్ మీదకు ఎక్కి అజాన్ ఇచ్చారు.

తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ముఖ్యమైన అనుచరులను నలుదిక్కులా పంపి అన్ని ప్రదేశాలలో ఉన్న విగ్రహాలను తీసివేయించారు. ఇలా మొత్తం అరబ్‌లో విగ్రహ పూజ మరియు సృష్టి పూజను రూపుమాపి ఏకేశ్వరోపాసనకు పటిష్టమైన పునాదులు వేశారు.

బృందాల సంవత్సరం (ఆమ్ముల్ వుఫూద్)

మక్కాని జయించిన తరువాత అరబులోని అతి పెద్ద పేరుప్రతిష్టలుగల వంశమైన ఖురైష్ వారు చివరకు ఇస్లాంను స్వీకరించారు. వారి తరువాత అరబులోని మిగతా తెగలవారు కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు ఒక్కొక్కరుగా వచ్చి ఇస్లామ్ ధర్మము గురించి తెలుసుకుని ఇస్లాం స్వీకరించారు.

ఇలా అన్ని తెగలవారు వందలాది బృందాలుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు వచ్చి ఇస్లాం స్వీకరించిన హిజ్రీ శఖం 9వ ఏటను చరిత్రకారులు ఆమ్ముల్ వుఫూద్‌గా (అనగా బృందాల సంవత్సరంగా) పేర్కొన్నారు.

హిజ్రీ శఖం 9వ సంవత్సరం ఇది ఇస్లామీయ చరిత్రలో ఓ మరుపురాని సంవత్సరం. బాధలు, దౌర్జన్యాల మధ్య పురుడుపోసుకున్న ఇస్లాం 13 సంవత్సరాల ఓర్పు, 8 సంవత్సరాల సంఘర్షణ తరువాత నలుదిక్కులా తన జెండా ఎగరవేసింది. చూస్తూ చూసూనే మొత్తం అరబులో ఇస్లాం వ్యాపించిపోయింది. మొత్తం అరబు దేశం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని విశ్వసించి వారిని తమ నాయకునిగా

1. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు స్త్రీలను కూడా బైఅత్ చేయించుకునేవారు. కాని పురుషులలా వారి చేతులను తమ చేతిలోకి తీసుకుని బైఅత్ చేయించుకునేవారు కాదు. కేవలం వారి నోట ప్రమాణం చేయించుకునేవారు. (బుఖారీ: 2/726)

స్వీకరించింది. చివరికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కృషి ఫలించింది. అందరినీ రుజుమార్గంపై నడిపించాలన్న వారి తపన వారి కల ఆనాడు నెరవేరింది.

హజ్రత్ సిద్దీఖ్ అక్బర్ నేతృత్వంలో తొలి హజ్:

అదే సంవత్సరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు గారిని 300 మంది విశ్వాసులకు అమీర్‌గా నియమించి, హజ్ చేసేందుకు పంపించారు. విగ్రహారాధకులు కూడా ప్రతీ సంవత్సరంలాగానే ఈసారి కూడా హజ్ చేసేందుకు వచ్చారు. హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఆదేశం ప్రకారం అందరి సమక్షమున సూరే బరాఅత్ వచనములను వరించి వినిపించారు[2]. అలాగే వచ్చే ఏట నుండి విగ్రహారాధకులు హజ్‌లో పాల్గొనేందుకు అనుమతించబడరని, అలాగే ఇంతక ముందులా నగ్నంగా కాబతుల్లాహ్‌లో ప్రదక్షణలు చేయడం లాంటి అశ్లీయ కార్యాలు, మూఢాచారాలకు స్థానము ఉండదని ప్రకటించారు.

గౌరవనీయులైన పాఠకులారా !

మీ వద్దకు క్రమం తప్పకుండా పైగామ్ ఎ హిదాయత్ మాసపత్రిక పంపబడుతోంది. 85 శాతం మంది బకాయిలు చెల్లించ వలసియున్నది. కాబట్టి వాటిని చెల్లించవలసిందిగా మనవి చేసుకుం టున్నాము. మీ మెంబర్‌షిప్ వివరాలు కవర్ పై అతికించిన మీ అడ్రస్ పై లైన్‌లో ఉంటాయి. మొదటి లైన్‌లో మీరు ఎప్పటి వరకు డబ్బులు చెల్లించారు, ఆ తరువాత మీ మెంబర్‌షిప్ నెంబర్, ఆ తరువాత మీ పూర్తి అడ్రస్ ఉంటుంది. దయచేసి మీరు గనక బకాయి చెల్లించాల్సి ఉంటే వెంటనే మా అడ్రస్‌కు మనిఆడర్ లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. అలాగే ఎం.వో ద్వారా చందా పంపే పాఠకులు తమ ఇంటి నెంబరు, పోస్టాఫీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తి వివరాలు తమ చిరునామాలో తెలియపరచ వలెను. అలాగే మాకు చందా అందిన వెంటనే మీరిచ్చిన చిరునామాకు పత్రికను తప్పక పంపిస్తాము. అనుకోని కారణాల వల్ల మీకు పత్రిక అందనట్లయితే మాకు తప్పక తెలియజేయగలరు.

– పైగామ్ ఎ హిదాయత్ టీమ్

---

2. ఇవి సూరే బరాఅత్ యొక్క మొదటి నాలుగు పంక్తులు. హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు హజ్‌కు బయలుదేరిన తరువాత ఇవి అవతరించబడ్డాయి. అంచేత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారిని పంపించి వీటిని అందరి ముందు పఠించి దైవాజ్ఞను ప్రకటించి రమ్మన్నారు. హజ్రత్ అబూ హురైరహ్ మరియు హజ్రత్ ఉకైల్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హుమా లను వారికి తోడుగా పంపించారు. ఈ వచనములలో అల్లాహ్ తఆలా ఈ విధంగా ప్రకటించమని ఆదేశించారు:

అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త తరఫునుండి పెద్ద హజ్ రోజున సర్వ మానవ జాతికి ప్రకటన చేయబడుతోంది: “నిశ్చయంగా, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు, బహుదైవారాధకులతో, ఎలాంటి సంబంధము లేదు. కావున మీరు (ఓ బహుదైవారాధకులారా !) పశ్చాత్తాపపడితే, అది మీ మేలుకే. కాని మీరు విముఖులైతే, మీరు అల్లాహ్ (శిక్ష) నుండి తప్పించుకోలేరని తెలుసుకోండి”. మరియు సత్య తిరస్కారులకు బాధాకరమైన శిక్ష (విధించబడ) నున్నదనే వార్తను వినిపించు.

వనితావని

హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా (రా)

హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్, హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హాల నాల్గవ మరియు చివరి కుమార్తె. సయ్యిదతున్ నిసాయిల్ ఆలమీన్, సయ్యిదతున్ నిసాయి అహ్లిల్ జన్నహ్, జహ్రా, తబూల్, తాహిరా, ముతహ్హరా, రాజియా, మర్జియ్యా మరియు జకియ్యా ఆమె బిరుదులు.

హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా గారు దైవ దౌత్యానికి ఐదేళ్ళ పూర్వం జన్మించారు. బాల్యం నుండే నిర్మల మనస్కురాలు, ఏకాంతప్రియులు. ఇంటి నుండి బయట అడుగుపెట్టడం కాని, ఎలాంటి ఆటలు కాని ఆడేవారు కాదు. ఎల్లప్పుడూ తల్లి వెంటే ఉండేవారు. తల్లి ఖదీజా రజియల్లాహు అన్హా, తండ్రి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వారు అడిగే ప్రశ్నలతో వారి మేధాశక్తి, తెలివితేటలు, తేటతెల్లమయ్యేవి. ప్రదర్శనా బుద్ధిని ఎంతో ఏవగించుకునేవారు. ప్రాపంచిక వ్యామోహంతో వ్యాకులత చెందేవారు.

ఒకసారి హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారి బంధువులలో పెళ్ళి ఉండగా ఆమె హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా గారి కోసం ఖరీదైన బట్టలు, నగలు కొన్నారు. కాని ఫాతిమా రజియల్లాహు అన్హా గారు వాటిని ధరించేందుకు నిరాకరించారు. ఎంతో నిరాడంబరంగా పెళ్ళిలో పాల్గొన్నారు. అంటే బాల్యం నుంచే ఆమె ప్రవర్తనలో దైవభీతి, నిరాడంబరత ఉట్టిపడేవి.

హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా గారికి విద్యా శిక్షణలు నేర్పడంలో చాలా శ్రద్ధ తీసుకునేవారు. ఒకసారి ఆమె హజ్రత్ ఫాతీమా రజియల్లాహు అన్హాకు పాఠాలు నేర్పుతుండగా చిన్నారి ఫాతిమా రజియల్లాహు అన్హా ఇలా అన్నారు:

"అమ్మా ! మనం దైవానుగ్రహాలను ఎప్పుడూ చూస్తూనే వుంటాము, కాని దేవుడే నేరుగా ఎందుకు కానరాడు?" దానికి హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు "చిట్టితల్లీ ! మనం ప్రపంచంలో మంచి కార్యాలు చేసి దైవాజ్ఞలను శిరసావహిస్తే& ప్రళయ దినాన దేవుని ప్రసన్నతకు అర్హులవుతాము. అప్పుడే దైవ దర్శనం లభిస్తుంది" అని అన్నారు.

దైవదౌత్యపు పదవ ఏట హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు పరమపదించడంతో హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా గారు దుఖ్ఖ సాగరంలో మునిగిపోయారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా గారి శిక్షణ, సంరక్షణ కోసం హజ్రత్ సాదా రజియల్లాహు అన్హా గారితో నికాహ్ చేసుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి జీవితమంతా ధర్మ

ప్రచారానికే అంకితమయ్యేది. అప్పుడప్పుడు తీరిక దొరికినప్పుడు హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా గారి వద్దకు వెళ్ళి ఓదార్చుతూ అమూల్యమైన హితోపదేశాలు చేస్తుండేవారు. ఏకాంత సమయాల్లో హజ్రత్ హఫ్సా, ఆయిషా, అస్మా బిన్తే అబూబకర్, ఫాతిమా బిన్తే జుబైర్ తదితరులు (రజియల్లాహు తఆలా అన్హున్న) హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వద్దకు వచ్చి వారిని ఓదార్చేవారు. ధర్మప్రచారం చేసినందుకు అవిశ్వాసులు దైవప్రవక్తను ఎన్నో బాధలు పెట్టేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి పవిత్ర సిరస్సుపై మట్టిపోయడం, దారిలో ముళ్ళు పరచడం లాంటి హింసలకు గురిచేసేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇంటికి చేరుకోగానే ఫతిమా, తండ్రి ఆపదలపై అశ్రుధారలు కార్చేవారు. అప్పుడు దైవ ప్రవక్త ఓదార్చుతూ "చిట్టితల్లి ! అధైర్యపడకు, దైవం నీ తండ్రిని ఒంటరిగా వదలడు" అంటూ ఓదార్చేవారు.

ఓ సారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కాబా గృహంలో నమాజు చేస్తుండగా అవిశ్వాసులకో దురాలోచన తట్టింది. వారు ఒంటె పేగులను తెచ్చి సజ్దా చేస్తుండగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి మెడపై వేశారు. ఎవరో హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారి వద్దకు వచ్చి మీ తండ్రి గారిపై దుష్టులు దుశ్చేష్టలకు పాల్పడ్డారని చెప్పారు. ఆమె కలతచెంది వెంటనే పరుగెత్తుకుంటూ కాబాకు వెళ్ళి మెడపై నుంచి అపరిశుభ్రతను తొలగించారు. అవిశ్వాసులు అక్కడే నిలబడి చప్పట్లు కొడుతుండగా కారుణ్యమూర్తి కుమార్తె గంభీరంగా వారిపై దృష్టిసారించి, "ఓ దుష్టులారా ! దైవం మిమ్మల్ని మీ దుష్కార్యాలకు బదులు తప్పకుండా శిక్షిస్తాడు" అంటూ శపించారు. కొన్నేళ్ళలోనే వారంతా దైవాగ్రహానికి గురయ్యారు. బదర్ యుద్ధంలో పరాభావం పాలై అత్యంత అవమానకర స్థితిలో అంతమయ్యారు.

మక్కా అవిశ్వాసుల ఆగడాలు, ఆకతాయితనం మరింత అధికమవడంతో దైవ ప్రవక్తకు హిజ్రత్ చేసే దైవాజ్ఞ కలిగింది. దైవదౌత్యపు 13వ ఏట ఓ రాత్రి హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారిని తమ దుప్పటిపై పడుకోబెట్టి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు గారితోపాటు మదీనా పయనమయ్యారు. కొన్ని రోజుల తరువాత తన కుటుంబీకులను తీసుకురావడానికి స్వంత సేవకుడు అబూరాఫే, జైద్‌బిన్ హారిసా రజియల్లాహు అన్హుమాలను మక్కాకు పంపారు. వారిరువురి వెంట హజ్రత్ ఫాతిమా, ఉమ్మె కుల్‌సూమ్, సౌదా, ఉమ్మె అయ్‌మన్, ఉసామా బిన్ జైద్ రజియల్లాహు అన్హుమ్‌లు మదీనాకు వెళ్ళారు. హజ్రత్ సౌదా రజియల్లాహు అన్హా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కుమార్తెలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారితో కలసి తమ స్వంత గృహాలలో బసచేశారు.

మీ సంవత్సరపు చందా మా బ్యాంక్ అకౌంట్‌లో జమచేయగలరు...

మా

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

ప్రత్యేక వ్యాసం

జిల్‌హిజ్జా మాసపు మహిమలు, శోభలు

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పవిత్ర హదీసులలో బక్రీద్ మాసపు (జిల్ హిజ్జా) మొదటి పది రోజుల ఘనత మరియు ప్రాముఖ్యతను ఎంతో గొప్పగా చెప్పబడింది. అల్లాహ్ త'ఆలా సూరే "అల్ ఫజ్ర్" రెండవ ఆయతు లో వాటి రాత్రుల పై ప్రమాణము చేశారు. దీన్ని బట్టి వాటి ఘనత మరియు ప్రాముఖ్యత గురించి మనం అంచనా వేయవచ్చు.

అల్లాహ్ త'ఆలా కు ఈ 10 రోజులలో చేసే పుణ్యకార్యాలు సంవత్సరమంతా చేసే పుణ్యకార్యాల కంటే చాలా ఇష్టమని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తెలిపారు. ఇది విన్న సహాబా "ఓ దైవ ప్రవక్తా ! అంటే దేవుని మార్గంలో చేసే జిహాద్ కన్నా ఈ 10 రోజుల్లో చేసే పుణ్యకార్యాలే అల్లాహ్ కు ప్రియమైనవా?" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ప్రశ్నించారు. దానికి ప్రవక్త గారు "అవును, దేవుని మార్గము లో చేసే జిహాద్ కూడా ఈ 10 రోజుల్లో చేసే పుణ్యకార్యాలతో సమానమైంది కాదు. కాని ఏ వ్యక్తి అయితే తన యావత్తును అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టి చివరికి వీర మరణం పొందుతాడో అతడి ఈ తెగింపు ఈ పది రోజుల్లో చేసే పుణ్యకార్యాలకు సరిసమానము కాగలదు.

ఈ 10 రోజుల్లో మీరు **సుబ్‌హానల్లాహ్** (అల్లాహ్ పరిషుద్ధుడు, లోపాలన్నిటికీ అతీతుడు) **లా ఇలాహ ఇల్లల్లాహ్** (అతడే పూజింపదగినవాడు) **అల్లాహు అక్బర్** (అల్లాహ్ అందరికంటే గొప్పవాడు) మరియు **అల్ హందు లిల్లాహ్** (సకల స్తోత్రాలు అతడికే వర్తించునూ) ఎక్కువగా చదవండి అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఉపదేశించారు.

దేవుని కరుణ భక్తుల పై వర్షించే ఈ 10 రోజుల్లో వీటిని సాధ్యమైనంత ఎక్కువగా చదువుతూ వుండాలి. కావాలనుకుంటే వీటన్నిటినీ విడి విడిగా చదవ గలరు, లేదా అన్నిటినీ కలిపి కూడా చదవ గలరు. ఇవి కాకుండా ఈ 10 రోజుల్లో చేయవలసిన వేరే ప్రత్యేక ఆరాధన గానీ ప్రత్యేక నమాజు గానీ ఏమీ లేదు. (ఖురాన్ పఠించడం ద్వారా, నమాజు ఆచరించడం ద్వారా, ఉపవాసము పాటించడం ద్వారా, దాన ధర్మాలు చేయడం ద్వారా) ఏ రకంగానైనా దేవుడ్ని ఆరాధించవచ్చు.

ఇస్లాం లో రంజాన్ మాసపు చివరి 10 రోజులకు ప్రత్యేక ఘనత వుంది, అలాగే బక్రీద్ మాసపు తొలి 10 రోజులకూ కొంత ఘనత మరియు ప్రాముఖ్యత వుంది. దేని ఘనత దానిదే. కాబట్టి రెండిటినీ పొందేందుకు కృషి చేయాలి.

బక్రీద్ మాసపు తొలి 9 రోజుల్లో ఉపవాసము పాటించడం అలాగే 10 రాత్రులూ జాగారం చేసి అల్లాహ్ ను ఆరాధించడం అభిలాషణీయం. అంటే అల్లాహ్ కు ఎంతో ఇష్టం.

ఈ 9 రోజుల్లో ఉపావాసము వున్నవారికి ప్రతీ

ఉపవాసానికి బదులు ఒక్కో సంవత్సరం ఉపవాసము పాటించినంత పుణ్యము లభిస్తుంది మరియు ఈ 10 రాత్రుల్లో ఆరాధన చేసిన వారికి ప్రతీ రాత్రి ఆరాధనకు బదులు ఒక్కో షబే ఖదర్ లో ఆరాధనకు లభించినంత పుణ్యము లభిస్తుందని పవిత్ర హదీసులో వీటి ఘనత పేర్కొనబడింది.

ఎవరైనా 10 రాత్రులూ జాగారం చేసి ఆరాధించినట్లైతై అతడు 10 షబే ఖదర్‌లు పొందినంత పుణ్యాన్ని దక్కించుకుంటాడు. అలాగే మొత్తం 9 రోజులూ ఉపవాసము వున్నవాడు 9 సంవత్సరాలు నఫిల్ ఉపవాసము పాటించినంత పుణ్యాన్ని పొందుతాడు. కాని పదవ రోజు నుండి పదమూడవ రోజు వరకు (అనగా 4 రోజులు) ఉపవాసము వుండకూడదు. ఆ రోజుల్లో ఉపవాసము నిషేధితం (హరామ్).

హజ్రత్ హఫ్సా రజియల్లాహు అన్హా గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ తొమ్మిది రోజుల ఉపవాసాన్ని ఎప్పుడూ విడిచి పెట్టేవారు కాదు.

ఈ నెల 8,9 మరియు 10 ఈ మూడు రాత్రుల్లో ఆరాధించే వారికి స్వర్గము ప్రాప్తిస్తుందని హదీసులో శుభవార్తను అందించడం జరిగింది.

(తర్‌గీబ్ వ తర్‌హీబ్: 2/152)

అలాగే పదవ రాత్రి అనగా బక్రీద్ పండుగ రాత్రిని గూర్చి మరో ఫజీలత్ (ఘనత) హదీసులో ఈ విధంగా చెప్పబడింది: "ఏ రోజునైతే అందరి హృదయాలు చచ్చుబడిపోతాయో ఆ రోజు కూడా బక్రీద్ రాత్రి ఆరాధనలో వున్నవాడి హృదయం సజీవంగానే వుంటుంది".

ప్రళయదినం ఎంతో భయానకంగా, దుఖ్ఖభరితంగా వుంటుంది. ఆ రోజున ఎటువంటి చింత, దుఖ్ఖము లేకుండా వుండడం ఇది చాలా గొప్ప విషయం.

అలాగే హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నే ఉమర్ రజియల్లాహు అన్హు గారి కథనం ప్రకారం బక్రీద్ పండుగ రాత్రి చేసే దువా తిరస్కరించబడదు.

(బైహఖీ: 3/342; ముసన్నఫ్ అబ్దుర్రజ్జాఖ్)

కాబట్టి పండుగ రాత్రి జాగారం చేసేవారు బాగా దువాచేయడంలో నిమగ్నమై వుండాలి. దువా కూడా దేవుని ఆరాధనే కాబట్టి దువా చేసేవారికి కూడా పుణ్యం లభిస్తుంది. ఏమైనప్పటికీ ఈ 10 రోజుల్లో బాగా మనస్సుపెట్టి, శ్రద్ధగా అల్లాహ్‌ను ఆరాధించాలి. మొదటి 9 రోజుల ఉపవాసము పాటించిన వారికి ప్రతీ ఉపవాసానికి బదులు ఓ సంవత్సరమంతా నఫిల్ ఉపవాసము వున్నంత పుణ్యము లభిస్తుంది. ఇది కాకుండా "అరఫహ్" అనగా 9 వ రోజు పాటించే ఉపవాసానికి మరో ప్రత్యేక ఘనత హదీసులో చెప్పబడింది. అదేమిటంటే అరఫహ్ రోజు ఉపవాసము ఉన్న వారి క్రిందటి సంవత్సరపు మరియు రానున్న సంవత్సరపు సగీరా గునాగ్ (చిన్న చిన్న పాపాలు) క్షమించబడతాయి.

మరో హదీసులో అరఫహ్ రోజు ఉపవాసము వున్నవారి ఒకదాని తరువాత మరొకటి, రెండు సంవత్సరాల తప్పులు క్షమించబడతాయని వుంది.

(తర్‌గీబ్ వ తర్‌హీబ్)

మరో హదీసు ప్రకారం అరఫహ్ నాడు వుండే ఉపవాసం వెయ్యి రోజుల ఉపవాసాలకు సమానం.

అరఫహ్ రోజు వుండే ఉపవాసానికున్న ఘనత వాస్తవానికి అరఫాత్ మైదానములో హాజీల పై కురిసే రెహ్‌మత్ (దైవ కారుణ్యం) మరియు బర్‌కత్ (శుభాలు)లలో భాగ్య స్వాములు కావాలనే విధించబడింది. హజ్ లో పాల్గొనలేని ఎంతో

మంది విశ్వాసులు ఉపవాసము పాటించి ఆ రోజున వర్షించే చాలా ప్రత్యేకమైన శుభాలలో మరియు దైవ కారుణ్యంలో నుండి ఎంతో కొంత భాగాన్ని పొందగలగాలనేదే ఆ రోజు ఆచరించే ప్రత్యేక ఉపవాసము యొక్క ముఖ్య ఉద్దేశం.

(మ'ఆరిఫుల్ హదీస్: 4/163)

హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు గారి కథనం ప్రకారం ఆ పది రోజులలో నుండి ప్రతీ రోజు (ఘనత మరియు ప్రాముఖ్యత పరంగా) వెయ్యి రోజులతో సమానం మరియు తొమ్మిదవ తేది అనగా, అరఫహ్ రోజు పదివేల రోజులతో సమానమని సహాబా రజియల్లాహు అన్హుమ్ భావించేవారు.

అరఫహ్ రోజున ప్రార్థనలు (దువాలు) స్వీకరించబడతాయి.

(మువత్తా ఇమామ్ మాలిక్, ముస్లిమ్: 4/107)

ఒక హదీసులో "అరఫహ్ రోజున నరక వాసులను విడుదల చేసినంత ఎక్కువగా ఏ ఇతర రోజున వారు విడుదల చేయబడరని" ఉంది.

ఓ ఉదాహరణతో దీన్ని అర్థం చేసుకోండి. ఇహలోకపు రాజ్యాలు కొన్ని ముఖ్య సందర్భాలలో ఖైదీల శిక్ష తగ్గించడం లేదా వారిని విడుదల చేయడం లాంటి చర్యలు చేపడతారు మరియు ఖైదీలు కూడా ఆ ప్రత్యేక సందర్భాలను తమకు వరాలుగా భావించి అధికారులకు కృతఘ్నతలు తెలియజేసు కుంటారు. అదేవిధంగా అరఫహ్ అనే శుభదినాన దేవుని రాజ్యంలో ఇంతకంటే ఎక్కువగా పాపాత్ములను ఎవరైతే ఘోర అపరాధాలు చేసి భయంకరమైన నరక దండనకు అర్హులయ్యారో వారిని నరకం నుండి విడుదల చేయడం జరుగుతుంది. కాబట్టి మనం కూడా ఈ శుభదినాన్ని మన పాలిట ఓ గొప్ప వరంగా భావించి పశ్చాత్తాపము (తౌబహ్) మరియు దేవుని ఆరాధన లో సాయశక్తులా కృషిచేయాలి. ఏ రోజుల్లోనైతే ఆరాధన యొక్క ఘనత, ప్రాముఖ్యత పెరిగిపోతుందో, ఆ రోజుల్లో పాపకార్యాలు చేస్తే దాని శిక్ష కూడా అంతే పెరిగిపోతుంది. కాబట్టి అటువంటి దినాలలో పాపాలకు చాలా దూరంగా వుండాలి. అలాగే దేవుని ధ్యానము, దువా (ప్రార్థన) మరియు ఇస్తెగ్ఫార్ (పాప పరిహారము కొరకు పశ్చాత్తాపం) లో నిమగ్నమై వుండాలి. ఎందుకంటే అవి పాపక్షమాపణ దినాలు. అటువంటి దినాలలోనూ పాపాలు చేయడం చేతులారా నరక విముక్తి నుండి తమను తాము విహీనపర్చుకోవడం తో సమానం.

ఇస్లాంలో జిల్ హిజ్ మాసపు 9 వ తేదీన హాజీలు 'అరఫాత్' మైదానములో జమా అయిన రోజునే "యౌమే అరఫహ్" (అరఫహ్ రోజు) అని అంటారు. ఎంతో మంది అజ్ఞానులు ఎన్నో ఇతర రోజులకు కూడా 'అరఫహ్' అని స్వయంగా పేరు పెట్టుకున్నారు. ఇది తప్పు.

ప్రతీ ఫరజ్ నమాజు తరువాత కొన్ని ప్రత్యేక పదాల ద్వారా దేవుని గొప్పతనాన్ని కొనియా డటం తప్పనిసరిగా విధించబడింది. ఆ ప్రత్యేక పదాలనే "తక్బీరే తష్రీఖ్" అంటారు. ఆ ప్రత్యేక పదాలు:

అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వ లిల్లాహిల్ హంద్

తొమ్మిదవ తేదీ ఫజర్ నమాజు నుండి పదమూడవ తేదీ అసర్ నమాజు వరకు ప్రతీ పరజ్ నమాజ్ (అది సామూహికంగా ఆచరించినా లేదా వంటరిగా ఆచరించినా) సలామ్ చేసిన వెంటనే పురుషులు బిగ్గరగా, స్త్రీలు నెమ్మదిగా తక్బీరే తష్రీఖ్ ఒక్క సారి చదవడం వాజిబ్ (అనగా తప్పకుండా ఆచరించవలసిన విధి).

చాలామంది స్త్రీలు తెలియక తక్బీరే తష్రీఖ్ విషయంలో చాలా అశ్రద్ధ చూపుతారు, తక్బీరే తష్రీఖ్ ను అశ్రద్ధ చేయడం అనేది ఒక వాజిబ్ ను వదిలి పెట్టడం. అది పెద్ద అపరాధము

అయ్యామే తష్రీఖ్ (9–13 జిల్ హిజ్జా) లో విశ్వాసులు ఉపవాసాన్ని విరమించి అన్నపానీయాలు సేవించడం అల్లాహ్ కు చాలా ఇష్టమని ప్రామాణిక హదీసుల ద్వారా తెలుస్తుంది.

కాని అన్నపానీయాలు సేవిస్తూ దేవుడ్ని కూడా స్మరిస్తూ వుండాలి.

ఈ ఐదు రోజుల్లో ప్రతీ ఫరజ్ నమాజు తరువాత, ఈద్‌గాహ్ కు వస్తూ పోతూ అలాగే ఖుత్బా చదివే ఇమామ్‌కు ఈ పదాలను ఎక్కువగా చదవమని ఆఫ్ఘనిస్థాన్‌లో ఆచరణలో ఉంది.

అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హంద్.

అల్లాహ్ త'ఆలా మనందరికీ ఈ పవిత్ర దినాలు మరియు పవిత్ర రాత్రుల శుభాలతో లబ్ధి పొందే భాగ్యాన్ని కల్పించుగాక. ఆమీన్...

నోట్:– ప్రతీ రాత్రి మరుసటి దినముతో కలిసి వుంటుంది. అంటే ముందు రాత్రి ఆ తరువాత పగలు. (ఇస్లామ్ లో ప్రతీ రోజు రాత్రి నుండి ఆరంభమై, సూర్యాస్తమం తో పూర్తౌతుంది.) ఏ దేశములో నివసించే వారికి ఆ దేశపు తేదీనే వర్తిస్తుంది. కాబట్టి వారు దాన్నే అనుసరించాలి. సౌదీ అరబ్ లేదా ఇంకే ఇతర దేశపు తారీఖు వారికి వర్తించదు.

కొందరు ఏ హదీసులోనైనా ఒక ఆచరణ యొక్క పుణ్యం వారు ఊహించిన దాని కంటే ఎక్కువగా వుంటే ఆ హదీసు పై అనుమానం వ్యక్తం చేస్తుంటారు. వారి అనుమానానికి గల కారణం దేవుని యొక్క గొప్ప దయా, కనికరాల గురించి సరైన అవగాహన లేకపోవడం. ఏ ఆచరణ కి ఎంత పుణ్యం ఇవ్వాలి, ఎంత కేటాయించాలి అన్నది అల్లాహ్ చేతిలో వుంది. కాబట్టి హదీసు సహీహ్ (విశ్వసనీయమైనది) అయినప్పుడు ఒక విశ్వాసికి ఇటువంటి సందేహాలు రాకూడదు.

బక్రీద్ పండుగ మొదటి ఖుత్బాలో వరుసగా తొమ్మిది సార్లు, రెండవ ఖుత్బా ఆరంభములో ఏడు సార్లు మరియు చివరిలో మిమ్బర్ పై నుండి దిగక ముందు పద్నాలుగు సార్లు బిగ్గరగా (ఇమాము) తక్బీర్ చెప్పడం ముస్తహబ్ (అభిలాషణీయం). చాలా మందికి ఇది తెలియదు.

ఖుర్బానీ వాస్తవికత

"ఖుర్బానీ" అంటే వట్టి, జెంతువును బలివ్వడం లేదా మాంసము తినడం, తినిపించడం కాదు, 'ఖుర్బానీ' అంటే దేవుని మెప్పు పొందేందుకు తమ యావత్తునూ దేవుని సన్నిధిలో పూర్ణహృదయముతో సమర్పించు కోవడం.

ఖుర్బానీ ఓ దైవాదేశము

ఫసల్లి లిరబ్బిక వన్‌హర్

కనుక నీపు నీ ప్రభువు కొరకే నమాజు చేయ్
మరియు నీ ప్రభువు కోసమే ఖుర్బానీ ఇవ్వు.

(అల్ కౌసర్: 2)

పై వచనము ద్వారా 2 విషయాలు అర్థమౌతున్నాయు: 1. అల్లాహ్ త'ఆలా తమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి మరియు వారిని విశ్వసించిన వారి సంతతికి ఖుర్బానీ చేసేందుకు ఆదేశించారు. 2. అలాగే సంకల్ప శుద్ధితో, దైవానుగ్రహ సాధన కోసమే ఖుర్బానీ ఇవ్వాలి. ఏ ఇతర ప్రయోజనాల కోసం ఇవ్వరాదు.

దైవభీతే అసలు

లయ్ యునాలల్లాహ లుహూమువా వలా దిమూఉ హా వలాకియ్ యునాలుహుత్ తక్వా మిన్‌కుమ్.

వాటి మాంసముగాని, వాటి రక్తముగాని అల్లాహ్ కు చేరదు. మీ భయభక్తులే ఆయనకి చేరుతాయి.

(అల్ హజ్: 37)

ప్రతీ ఆరాధనలో, దేవుని కొరకు చేసే ప్రతి పనిలో, ప్రత్యేకించి "ఖుర్బానీ" లో సంకల్ప శుద్ధే అనలు అని, అది లేనిదే ఖుర్బానీ అంఫీకరించబడదని ఈ వచనము ధ్వారా స్పష్టమౌతుంది.

ఖుర్బానీ ఏమిటి?

హజ్రత్ జైద్ ఇబ్నే అర్ఖమ్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం, సహాబా (దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి శిష్యులు) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఈ విధంగా ప్రశ్నించారు: ఓ దైవ ప్రవక్తా! ఈ ఖుర్బానీలు ఏమిటి? ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు "ఖుర్బానీ మీ తండ్రి అయిన హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి సున్నత్ (పాటించిన పద్ధతి/సాంప్రదాయం)" అని జవాబిచ్చారు. వారి సాంప్రదాయం పై అమలు చేస్తే మాకేమి లభిస్తుంది? అని మరులా వారు ప్రశ్నించగా: "ఖుర్బానీ ఇచ్చిన జెంతువుకు వున్న ప్రతీ వెంట్రుకకు బదులు ఒక పుణ్యం లభిస్తుందని" అన్నారు. దానికి వారు ఊన్ కలిగివున్న మేకను బలిస్తే? అని అడగ్గా: దానికి వున్న ప్రతీ వెంట్రుకకు బదులుగా ఒక పుణ్యం లభిస్తుందని" అన్నారు.

పై హదీసు ద్వారా 3 విషయాలు అర్థమైయ్యాయి. 1. ఖుర్బానీ హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి సున్నత్. మరియు హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు ముస్లిమ్‌లందరి పెద్ద మరియు వారి ముత్తాత. 2. ఖుర్బానీ ఇచ్చే జెంతువు (బలి పశువు) పై వున్న ప్రతీ వెంట్రుకకు బదులుగా ఒక పుణ్యం లభిస్తంది. 3. సాధారణ వెంట్రుకలు కాకుండా ఊన్ వున్న జెంతువును బలిస్తే దాని ప్రతీ వేంట్రుకకు బదులుగా ఒక పుణ్యం లభిస్తుంది.

అన్నిటిలో కల్ల ఇష్టమైన కార్యం

హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా గారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ విధంగా ఉపదేశించారు: యౌమున్ నహర్ (అనగా బక్రీదున) మనిషి చేసే పుణ్యకార్యాలన్నిటిలో అల్లాహ్ కు చాలా ఇష్టమైనది ఖుర్బానీ ఇవ్వడం. ఆ రోజు దీన్ని మించిన కార్యం వేరొకటి లేదు. అది అల్లాహ్ కు ఎంత ఇష్టమంటే ఖుర్బానీ చేసేటప్పుడు దాని రక్తప్పు బొట్టు నేలను తాకక ముందే దేవుని సన్నిధిలో అది అంగీకరించబడుతుంది, మరియు ప్రళయ దినాన ఖుర్బానీ ఇవ్వబడిన ప్రతీ పశువు సజీవంగా, దాని కొమ్ములు, వెంట్రుకలు మరియు గోళ్ళతో సహా దేవుని సన్నిధిలోకి రప్పించబడుతుంది. కాబట్టి అల్లాహ్‌కు ఇష్టమైన ఖుర్బానీ ని మీరు మనస్పూర్తిగా చేయండి.

ఈ హదీసు ద్వారా మనకు తెలిసిందేమిటంటే:

1. అరబీ మాసాలలో "జిల్ హిజ్జాహ్" లోని 10,11, మరియు 12 వ తారీఖులలో నఫిల్ పుణ్యకార్యాలన్నిటిలో ఖుర్బానీ అల్లాహ్‌కు చాలా ప్రియమైనది. కాబట్టి అల్లాహ్ త'ఆలా ఎవరికైతే సిరిసంపదలు ప్రసాదించాడో వారు సాధ్యమైనంత వరకు నఫిల్ ఖుర్బానీలు చేసేందుకు ప్రయత్నించాలి.

2. ఏ పశువులనైతే అల్లాహ్ పేరున ఖుర్బానీ ఇచ్చి తినడం, తినిపించడం జరుగుతుందో అవన్నీ రేపు ప్రళయదినాన సజీవంగా అల్లాహ్ సన్నిధిలోకి రప్పించబడతాయి. ఆ రోజు ఇవే పశువులు "పులసిరాత్" పై మన సవారీలుగా మనకు ఉ

పయోగపడతాయని కూడా ఇతర హదీసుల ద్వారా అర్థమౌతుంది.

3. ఖుర్బానీ ఎటువంటి పుణ్యకార్యమంటే ఒక్క రక్తపు బొట్టు కూడా నేలపై చిందక ముందే అది దేవుని సన్నిధిలో స్వీకరించబడుతుంది.

4. ఇంతటి మహత్కార్యము చేయడం తమ సౌభాగ్యం అని భావిస్తూ దాన్ని మనస్ఫూర్తిగా చేయాలేకాని, మనస్సుకు బారం అనుకోకూడదని కూడా మనకు అర్థమైంది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ప్రతీ సంవత్సరం ఖుర్బానీ ఇచ్చారు

హాజ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహు అన్హుమా గారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మదీనా నగరములో 10 సంవత్సరాలు బసచేశారు మరియు ప్రతీ సంవత్సరం ఖుర్బానీ చేశారు.

(తిర్మిజీ: 4/92)

ఖుర్బానీ ఇవ్వడం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి ఎంతో ఇష్టం, అందుకే వారు ప్రతీ ఏట ఖుర్బానీ చేశారని దీని ద్వారా అర్థమౌతుంది.

ఖుర్బానీ అల్లాహ్‌కు మరియు వారి ప్రవక్తకు ఇష్టమైంది కాబట్టి మధ్యతరగతి వారు ఖుర్బానీ వారిపై విధి కాకపోయినా వీలుంటే వారు కూడా ఖుర్బానీ చేసేందుకు ప్రయత్నించాలి.

మా ఈద్‌గాహ్‌కు రావద్దు

హజ్రత్ అబూ హురైరా రజియల్లహు అన్హు గారి కథనానుసారం దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు: "ఖుర్బానీ ఇచ్చే శక్తి కలిగివున్నప్పటికీ, ఖుర్బానీ ఇవ్వని వాడు మా ఈద్‌గాహ్ దరిదాపులకు కూడా రాకూడదు."

పై హదీసులో ఖుర్బానీ చేయని వారికి ఎటువంటి జడిపింపు వుందో ప్రత్యేకించి చెప్పనఖ్ఖరలేదు.

భార్య తరుపున ఖుర్బానీ

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు బక్రీద్‌న తమ భార్య అయిన హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా గారి తరపున ఒక ఆవును బలిచ్చారు.

బక్క భార్య తరపునే కాదు, ఇతరుల తరుపున కూడా ఖుర్బానీ ఇవ్వోచ్చు. పిల్లల తరపున ఎవరైనా ఖుర్బానీ చేయాలనుకుంటే వారు పిల్లల తరపున ఖుర్బానీ చేయవచ్చు.

చనిపోయిన వారి తరపున ఖుర్బానీ

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు చనిపోకముందు హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారిని తమ తరపున కూడా ఖుర్బానీ ఇవ్వమని కోరగా వారు ప్రతీ ఏట తమ ఖుర్బానీతోపాటు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తరపున కూడా ఖుర్బానీ చేసేవారు. అలాగే ప్రవక్త మహనీలు వారి జీవితంలో తమ సంతతిలో ఎవరైతే ఆ ఏట ఖుర్బానీ ఇవ్వలేకపోయారో వారి తరపున కూడా ఖుర్బానీ చేసేవారు. కాబట్టి ఎవరైనా తమ ఖుర్బానీ ఇచ్చిన తరువాత తమ పెద్దవారి తరపున కూడా ఖుర్బానీ చేయాలనుకుంటే వారి తరపున కూడా ఖుర్బానీ చేయగలరు.

1. ఈ క్రింది ఐదు షరతులు ఏ స్త్రీ, పురుషులలో నైతే వుంటాయో వారి పై ఖుర్బానీ వాజిబ్ ఔతుంది. అనగా విధించబడుతుంది, వారు తప్పనిసరిగా ఖుర్బానీ ఇవ్వాలి.

(అ) ఇస్లామ్: అనగా ఇస్లామ్ ధర్మాన్ని పాటించేవాడై వుండాలి. ముస్లిమేతరుల పై ఖుర్బానీ విధి కాదు.

(ఆ) ఆకిల్: అనగా వివేకము, మతిస్థిమితము

కలిగివుండాలి. మతిస్థిమితము లేని వారి పై ఖుర్బానీ విధికాదు.

(ఇ) బాలిగ్: అనగా వయోజనుడు (బాల్యదశ దాటిన వాడు) కావాలి. పిల్లల పై ఖుర్బానీ విధించబడలేదు.

(ఈ)ముఖీమ్: స్థానికుడై వుండాలి. అనగా ప్రయాణికుడు/బాటసారి పై ఖుర్బానీ విధికాదు.

(ఉ) స్వేఛ: పూర్వం బానిసలు వుండేవారు, వారి పై ఖుర్బానీ విధించబడదు.

(ఊ) ధనవంతుడై వుండాలి. పేదవారి పై ఖుర్బానీ విధించబడలేదు.

2. పై షరతులు వున్న ప్రతీ వ్యక్తి తన తరపున తప్పనిసరిగా ఖుర్బానీ ఇవ్వాలి. ఇతరుల తరపున (ఉదా:– తమ సంతానము లేదా తల్లిదండ్రుల తరపున) ఖుర్బానీ ఇవ్వడం అతని పై విధి కాదు. ఒక వేళ అతడే ఇష్టపడి చేస్తే తప్పేమీ లేదు. వారి తరపు నుండి అది అంగీకరించబడుతుంది.

3. ఎవరి వద్దనైతే 52.5 తులాల (612.360 గ్రాముల) వెండి లేదా 7.5 తులాల (87.479 గ్రాముల) బంగారము లేదా వాటి విలువకు సరిపడ డబ్బు లేదా ఏదైన ఇతర ఆస్తిపాస్తులు లేదా నిత్యవసర సామును అలాగే అతడు చేసిన అప్పులను మినహాయించి అతని వద్ద అధిక సామాను వున్నట్లైతే అతడు ఇస్లామీ పరిభాషలో “సాహిబే నిసాబ్” (ధనవంతుడి) గా పరిగణించ బడతాడు. ఖుర్బానీ విధించబడటానికి జకాత్ లాగా అతడి ధనము పై సంవత్సరము గడవనఖ్ఖరలేదు.

4. ఒంటె, ఎద్దు, గేదె, పొటేలు, గొర్రె, మేక, మేకపోతు వీటన్నిటిలో దేనితోనైనా ఖుర్బానీ చేయవచ్చు. ఆది ఆడదైనా సరే మొగదైనా సరే.

5. ఖుర్బానీ ఇవ్వబోయే ఒంటెకు కనీసం 5 సంవత్సరాలు నిండి వుండాలి. అలాగే ఎద్దు, గేదెకు 2 సంవత్సరాలు నిండివుండాలి. పొటేలు, గొర్రె, మేక, మేకపోతు కనీసం 1 సంపత్సరం నిండి వుండాలి. కాని గొర్రె, పొటేలుకు 6 నెలల వయస్సు వున్నా అవి చూట్టానికి 1 సంవత్సరము నిండినవాటిలా, లావుగా వునట్లైతే వాటితో కూడా ఖుర్బానీ చేయవచ్చు.

6. పెద్ద జంతువు (ఒంటె, ఎద్దు...) ను ఏడుగురు కలిసి ఖుర్బానీ ఇవ్వోచ్చు. కాని ప్రతీ మనిషికీ ఏడవ వంతు లభించాలి. ఒక వేళ ఎవరికైనా ఏడవ వంతు లభించకపోతే వారందరిలో ఏ ఒక్కరి ఖుర్బానీ అంగీకరించబడదు. మేక, గొర్రె లాంటి చిన్న జంతువులతో ఒక్కరు మత్రమే ఖుర్బానీ చేయగలరు.

7. ప్రయాణికుడి పై ఖుర్బానీ విధించబడ లేదు. ఖుర్బానీ ఇచ్చేందుకు వీలుంటే అతడు కూడా ఖుర్బానీ ఇవ్వోచ్చు.

8. పెద్ద జంతువులో భాగస్వాములైన వారందరూ సమ్మతించి మాంసాన్ని పంచిపెట్టేయాలని అనుకున్నా లేదా మొత్తం కలిపి వండేయాలని నిర్ణయించుకున్నా అది సక్రమమే అవుతుంది. అందులో తప్పేమీ లేదు.

9. జంతువులో ఏదైనా లోపం వుంటే దానితో ఖుర్బానీ చేయరాదు.

10.ఖస్సీ చేయించిన (అనగా వట్టలు కొట్టేసిన) మేక, గొర్రె తో ఖుర్బానీ చేయడం సక్రమమే కాదు, అది ఉత్తమము మరియు అబిలషణీయం కూడా.

11. పండుగ నమాజు ముగించిన తరువాత నుండి జిల్ హిజ్జా నెల 12 వ తేదీన సూర్యాడు అస్తమించేంత వరకు ఎప్పుడైనా ఖుర్బానీ చేయవచ్చు.

12. ఖుర్బానీ విధించబడినప్పటికీ ఈ మూడు రోజుల్లో ఎవరైనా ఖుర్బానీ చేయలెకపోతే అతడు ఖుర్బానీ కోసం తెచ్చిన జంతువును పేదలకు ఇచ్చేయాలి, ఒక వేళ జంతువును కూడా కొనకపోతే

దాని వెలను పేదలకు దానం చేసేయాలి.

13. ఖుర్బానీ కొరకు జంతువును తెచ్చుకున్న తరువాత అందులో ఏదైనా లోపము వుంటే మరో జంతువును తెచ్చి ఖుర్బానీ చేయాలి. ఒక వేళ అతడిలో మరో జంతువు కొని తెచ్చే శక్తి లోకపోతే దాన్నే ఖుర్బానీ ఇవ్వాలి.

14. ఖుర్బానీ కొరకు తెచ్చిన జంతువు దొంగలించబడినా, పారిపోయినా మరో జంతువు తెచ్చి ఖుర్బానీ ఇవ్వాలి. మరొకటి కొనే స్థోమత లేకపోతే అతని పై ఖుర్బానీ విధికాదు. మరో జంతువు కొన్న తరువాత తప్పిపోయిన జెంతువు మరులా దొరికినట్లైతే ధనికుడు వాటిలో ఏ వక్కటినైనా ఖుర్బానీ ఇస్తే సరిపోతుంది. కాని పేదవాడు రెండిటి ఖుర్బానీ ఇవ్వాలి. (ఈ మస్‌లా ఇలాగే వుంది. కొంత మందికి ఇది విచిత్రంగా కనిపిస్తుంది. దీనికి గల కారణమేమిటో వారు ధార్మిక విద్వాంసులను అడిగి తెలుసుకోగలరు).

15. ఖుర్బానీ ఇచ్చిన తరువాత మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని పేదలకు పంచిపెట్టడం, మరో భాగాన్ని బంధు, మిత్రులకు ఇవ్వడం మిగిలిన భాగాన్ని స్వయంగా తినడం ఇది ముస్తహబ్ (అంటే అభిలషణీయం). ఎవరైనా ఇలా మూడు భాగాలుగా విభజించకుండా మొత్తం పేదలకు పంచినా, లేదా తమ ఇంట్లోవారే వాడుకున్నా తప్పేమీ లేదు.

16. ఖుర్బానీ మాంసము ముస్లింలకే కాదు ఇతరులకు కూడా ఇవ్వొచ్చు.

17. తమ జంతువును స్వయంగా తమ చేతులతో జుబాహ్ చేయడం అత్యుత్తమం. కాని జుబాహ్ చేసే పద్ధతి కూడా తెలిసివుండాలి. లేకపోతే కనీసం జుబాహ్ చేసేటప్పుడు అక్కడే వుండాలి.

